
బాలాపూర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి తదితరులు


సాహెబ్‌నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, అరవింద్ రెడ్డి, రవికుమార్


మీర్‌పేట్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, టఫిడీసీ చైర్మన్ నర్సింహారెడ్డి, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు దశరథ తదితరులు


హయత్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీపీసీసీ క్యాంపెయినింగ్ కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, వజీర్ ప్రకాష్‌గౌడ్, సుజాత, తదితరులు


చంపాపేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యాఖత్‌పురా నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సుందర్ రెడ్డి

అంబేడ్కర్‌కు ఘన నివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి అని పలువురు పేర్కొన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతి వేడుకలను ఎల్‌బీనగర్, హయత్‌నగర్, వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, మన్సూరాబాద్, నాగోల్, కొత్తపేట, ఓల్డ్‌మలక్‌పేట, హస్తినాపురం, చంపాపేట, కర్మన్‌ఘాట్, బడంగ్‌పేట్, మీర్‌పేట్, సైదాబాద్ తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజా, కుల సంఘాల నేతలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు.

-(ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ జోన్‌బృందం, ఆంధ్రజ్యోతి)


ఎల్‌బీనగర్ రాజీవ్‌గాంధీ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తదితరులు


ఎల్‌బీనగర్ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్లు


తుర్కయంజాల్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డీసీసీబీ చైర్మన్ సత్తయ్య, పీటీసీసీ కార్యదర్శి శివకుమార్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షురాలు మంగమ్మ తదితరులు


లింగోజిగూడ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జీహెచ్ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ రాజశేఖర్‌రెడ్డి


ఎల్‌బీనగర్ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా తదితరులు


సాహెబ్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సామ రంగారెడ్డి తదితరులు


డీఎస్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఎన్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్ రెడ్డి


సింగరేణి కాలనీలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ తదితరులు


అంబేడ్కర్‌నగర్‌లో అంబేడ్కర్‌కు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి అంజన్, బీజేపీ నేతలు


ఎల్‌బీనగర్ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తదితరులు


హయత్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవనరెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి


పెద్దఅంబర్‌పేట్ చెక్‌పోస్టు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది


గడ్డిఅన్నారంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి తదితరులు


అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మీరెడ్డి, బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి లింగాల హరిగౌడ్ తదితరులు


కొత్తపేట రాజీవ్‌గాంధీనగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కార్పొరేటర్ పవన్‌కుమార్


చంపాపేట చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు మందడి విజయసింహారెడ్డి, మలక్‌పేట ఏ బ్లాక్ అధ్యక్షుడు బద్దం సురేందర్‌రెడ్డి, మారుతి మందిర్ ధర్మకర్త కిరణ్, గౌని చంద్రయ్య తదితరులు


సైదాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ అరుణ, జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్


ఎన్‌టీఆర్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రాధధీరజ్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి తదితరులు


హస్తినాపురం డివిజన్‌లోని సుభాష్‌చంద్రబోస్‌కాలనీలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సుజాతనాయక్, నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, జయన్న


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ మలక్‌పేట ఇన్‌చార్జి షేక్ అక్బర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలకృష్ణయాదవ్, అశ్వక్‌ఖాన్, ధర్మేంద్ర తదితరులు


బడంగ్‌పేట్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములుయాదవ్, శంకర్‌రెడ్డి తదితరులు


బాలాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాతానర్సింహారెడ్డి తదితరులు

రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత మనందరిది

- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్


పాదయాత్రలో మధుయాష్కీ, మల్‌రెడ్డి రాంరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు

ఎల్‌బీనగర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిదని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని లింగోజిగూడ డివిజన్ మజీద్‌గల్లీలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ పాదయాత్రలో రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, రామ్మోహన్‌గౌడ్ తదితరులతో కలిసి మధుయాష్కీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం అందించిన మహాత్మాగాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదంలో పడిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత భారతీయులుగా మనందరిపై ఉందన్నారు. రాజ్యాంగ రచనతో అంబేడ్కర్ అట్టడుగు వర్గాలకు సమాన హక్కులు కల్పించారన్నారు. కానీ, భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాలరాయాలని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచే చర్యలు చేపడుతుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్, ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, సుజాతనాయక్, గజ్జి భాస్కర్‌యాదవ్, వజీర్ ప్రకాష్‌గౌడ్, సత్యనారాయణ, నరసింహాయాదవ్ ప్రవీణ్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెగిపడిన హై టెన్షన్ విద్యుత్ వైరు

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): హైటెన్షన్ విద్యుత్ వైరు తెగి రోడ్డు మీద పడడంతో ఓ వాహనదారుడు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. ఈ ఘటన చాదర్‌ఘాట్ పరిధిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. దీంతో ఎక్కడిక్కడ ట్రాఫిక్ జామవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. చాదర్‌ఘాట్ చిన్న బ్రిడ్జి రోడ్డుపై ప్రమాదవశాత్తు హై టెన్షన్ విద్యుత్తు వైరు తెగి పడింది. అటుగా వెళ్తున్న వాహనదారుడి స్కూటీకి చుట్టుకుంది. అది గమనించిన వాహనదారుడు వాహనాన్ని ఆపి పక్కకు పరుగు తీశాడు. అది విద్యుత్ వైరు అని గుర్తించిన ఇతర వాహనదారులు అప్రమత్తమై వాహనాలను ఆపేశారు. దాంతో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు విద్యుత్ అధికారుల సహకారంతో వైరును అక్కడి నుంచి తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

సమస్యలకు కేరాఫ్ శ్రీనివాస కాలనీ

- డ్రైనేజీ వ్యవస్థ లేక సతమతం
- వెంటాడుతోన్న తాగునీటి సమస్య
- మట్టి రోడ్లపై దుమ్ము, ధూళితో అవస్థలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

మన్సూరాబాద్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): నాగోల్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవు. కాలనీ ఏర్పడి ఆరేళ్లకు పైబడినా ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోకపోవడంతో కాలనీవాసుల అవస్థలు వర్ణనాతీతం. ఒక ప్రాంతం అభివృద్ధిలో డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యం, రోడ్లు ఎంతో కీలకంగా వ్యవహరిస్తాయి. అలాంటి ఏ ఒక్క సదుపాయం లేకపోవడంతో ఇక్కడ నివాసముంటున్న సుమారు 120కి పైగా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ కాలనీ అభివృద్ధికి నోచుకోకపోవడానికి జలమండలి, జీహెచ్ఎంసీ అధికారుల్లో సమన్వయ లోపమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అంతర్గత రోడ్లన్నీ మట్టి రోడ్లే..

ఆరేళ్ల క్రితం నాగోల్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన శ్రీనివాసకాలనీలో సుమారు 1500 మీటర్ల పొడవుతో మొత్తం 16 అంతర్గత రోడ్లు ఉన్నాయి. కాగా, ఈ కాలనీకి ఉత్తరం వైపు మూసీ నది రక్షణ గోడ, దక్షిణం వైపు ప్రభుత్వ భూమి ఉంటుంది. కాలనీని రెండు భాగాలుగా విభజిస్తున్న ప్రధాన రోడ్డుకు ఇరువైపుల గల కాలనీ అంతర్గత రోడ్లలో ఒక్కో రోడ్డు 150 మీటర్ల లోబడే ఉంటుంది. కానీ, ప్రధాన రోడ్డు గుండా ఉన్న ప్రధాన డ్రైనేజీ లైన్ మినహా కాలనీ అంతర్గత రోడ్ల గుండా డ్రైనేజీ, తాగునీటి సదుపాయం లేదు. ప్రతి అంతర్గత రోడ్డు నేటికీ మట్టి రోడ్లుగానే దర్శనమిస్తాయి.

ప్రధాన సమస్యగా.. డ్రైనేజీ వ్యవస్థ

శ్రీనివాస కాలనీని ప్రధానంగా వెంటాడుతోన్న సమస్య డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడమే. ప్రధాన డ్రైనేజీ లైన్ ఉన్నప్పటికీ అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.


రోడ్డు నం.12లో డ్రైనేజీ లేకుండా మట్టి రోడ్డుతో దర్శనమిస్తున్న దృశ్యం

అంతర్గతంగా ఉన్న 16 రోడ్లలో రోడ్డు నంబర్స్ 5, 6, 14, 16లలో మినహా మిగిలిన 12 రోడ్లకు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాలనీవాసుల బాధలు వర్ణనాతీతం. రోడ్డు నంబర్. 12, 13లలో వైపు కిందికి వంపుగా ఉండటంతో ఇళ్ల నుంచి వచ్చే డ్రైనేజీ మురుగు ఇక్కడికి వచ్చి చేరుతోంది. దీంతో ఈగలు, దోమలు వ్యాప్తిచెంది నివాసితులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

మొక్కుబడిగా..

డ్రైనేజీ వ్యవస్థ లేక తాము ఇబ్బందులు పడుతున్నామని జలమండలి అధికారుల చుట్టూ ఏళ్ల తరబడిగా ప్రదక్షిణలు చేస్తున్నా వారు మొక్కుబడిగా వచ్చి కాలం వెళ్లదీస్తున్నారే తప్ప సమస్యను పరిష్కరించడం లేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నంబర్.12లో డ్రైనేజీ లైన్ వేయాలంటే అధిక మొత్తంలో ఖర్చు అవుతుందని పేర్కొంటూ పనులు చేపట్టడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ పనులు చేపట్టడంలో ఎందుకు ఉండడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డ్రైనేజీ, తాగునీటి లైన్ ఉంటేనే..

కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు వేయాలంటే ముందుగా డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్‌లు ఉంటేనే వేస్తామని, రోడ్లు వేశాక డ్రైనేజీ, తాగునీటి లైన్లు వేయాలనుకున్నప్పుడు మళ్లీ వాటిని ధ్వంసం చేయాల్సి వస్తుందని జీహెచ్ఎంసీ అధికారులు పేర్కొన్నారని కాలనీవాసులు తెలిపారు. తమ కాలనీ అంతర్గత రోడ్లలో డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్లు వేయాలని వారు కోరుతున్నారు.

భారీ వాహనాల రాకపోకలతో..

నాగోల్ నుంచి ఆనంద్‌నగర్, బండ్లగూడ బస్‌డిపో, తట్టిఅన్నారం, గౌరెల్లి తదితర ప్రధాన ప్రాంతాలకు 24గంటలు చిన్న నుంచి భారీ వాహనాలు తమ కాలనీలోని ప్రధాన రోడ్డులో అధిక మొత్తంలో రాకపోకలు సాగిస్తుంటాయన్నారు. కానీ, ఈ రోడ్డు కేవలం 40ఫీట్లలో ఉండటంతో భారీ వాహనాల రాకపోకలతో పూర్తిగా ధ్వంసమై కాలనీ మొత్తాన్ని దుమ్ము, ధూళి కమ్మేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రధాన రోడ్డును వెడల్పు చేసి సీసీ రోడ్డు వేయడంతో పాటు డివైడర్లు ఏర్పాటు చేస్తే దుమ్ము, ధూళితో పాటు ప్రమాదాలను సైతం నివారించవచ్చని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, కార్పొరేటర్ స్పందించి శ్రీనివాస కాలనీలో నెలకొన్న సమస్యను జలమండలి జీఎం, ఎండీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి



కాలనీవాసులు ప్రధానంగా ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యను త్వరగా పరిష్కరించండి. ప్రధాన రోడ్డుకు సైతం మరమ్మతులు చేపట్టండి. ఈ సమస్యల పరిష్కారానికి జలమండలి అధికారులు చొరవ చూపాలి.

- డాక్టర్ ఎ.మల్లారెడ్డి, శ్రీనివాసకాలనీ అధ్యక్షుడు, నాగోల్

మట్టి రోడ్లతో ఇబ్బందులు



డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థ లేకపోవడంతో పాటు మట్టి రోడ్లు ఉండటంతో మేము చాలా ఇబ్బందులు పడుతున్నాం. జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి.

- చింతల అరుణాసురేందర్ యాదవ్, కార్పొరేటర్, నాగోల్


పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి వీరబాబుకు అందజేస్తున్న హోం గార్డు నర్సింహారావు

పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మలక్‌పేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ఎర్రబోయిన నర్సింహారావు సూర్యాపేట నుంచి ఆదివారం రాత్రి ఆర్టీసీ బస్సులో తిరిగి వస్తున్నాడు. ఆ బస్సులో సీటుకింద స్విచ్ఛాఫ్ అయిన మొబైల్ ఫోన్ ఆయనకు దొరికింది. దాన్ని తీసుకుని అర్ధరాత్రి ఇంటికి వెళ్లి చార్జింగ్ పెట్టగానే వీరబాబు అనే వ్యక్తి ఫోన్ చేసి 'ఈ మొబైల్ ఫోన్ తనదేనని, బస్సులో పోయిందని తెలిపాడు. మొబైల్‌ను ఉదయం తీసుకోమని వీరబాబుకు నర్సింహారావు చెప్పారు. సోమవారం మధ్యాహ్నం 2గంటలకు మలక్‌పేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన వీరబాబు వివరాలు తెలుసుకుని మొబైల్‌ను అప్పగించారు.

మహిళ అదృశ్యం

బర్కత్‌పుర, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): భర్తతో గొడవపడిన భార్య అదృశ్యమైంది. ఈ ఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్ఐ డి.సుభాష్ తెలిపిన ప్రకారం... సూర్యాపేటకు చెందిన శ్రీను భార్య సంధ్య(32)తో కలిసి రత్నానగర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. అదేరోజు రాత్రి భార్య ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ లభించకపోవడంతో భర్త సోమవారం కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు.